NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SIRCILLA
O.S. No. 21 of 2019
Between:-
Salla Jaya ...Plaintiff
And
Milukuri Laxmi and others ...Defendants
To,
D9. Pasham Raju, S/o Hari Reddy, Age: 42 Yrs, Occ: Agriculture, R/o. H.No. 3-90, Vill: Obulapuram, Mdl: Ellanthakunta, District: Rajanna Sircilla.
Whereas the above named plaintiff filed the above referred O.S. No. 21 of 2019 for suit for Partition and the above referred suit is posted to 27-01-2025 for your appearance before this Hon'ble court.
Take notice that, the above suit is posted on: 27-01-2025 at 10.30 A.M, for your appearance in person or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/- V. MARUTHI, ADVOCATE
Sircilla, Cell: 9959245898

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Sri Polaveni Sadaiah, S/o. Komuraiah, Age: 32 years, occ: Business, R/o. H.No. 1-98/1, Andugulapalli, Anthergoan, Peddapalli, open land admeasuring to an extent of 484 Sq.Yards (or) A. 0-04 G, out of Sy.No. 258/2, Situated at Kundanapalle (V), Anthergaon (M), Dist: Peddapally (D), Registration District Karimnagar & Sub-District: Peddapally having the fallowing the boundaries: లో కల ఈ హద్దులు.
East: Own Land
West: Road
North: Land of Gunamula Ravi
South: Land of Polaveni Sushma
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Smt. MUDUSU BHAGYA LAXMI, W/o. RAVI, D/o KOLA RAMAIAH, @ RAMULU, Age: 36, occ: Business, H.No. 2-38, Ladnapur (V), Ramagiri (M), Peddapalli (D), All that part and parcel of plot No. 70, to an extent of 242.00 Sq.Yards, eq to 202.33 Sq.Meters, Situated at Kukkalagudur (V), Palakurthy (M), Dist: Peddapally with in Registration District Karimnagar and Sub District Ramagundam is boundedby లో కల ఈ హద్దులు.
North: G.P. Road
South: Open place of Kola Murali
East: G.P. Road
West: Open place of Merugu Prabhakar
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గ్రామ సభల్లో గరం..గరం

పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో అధికారులను ప్రశ్నిస్తున్న నాయకులు,గ్రామస్తులు

జూలపల్లి, జనవరి 23 : ప్రజాపాలన సభలో సర్కారు తీరుపై ఓ వైపు రైతులు, మరో వైపు మహిళలు కన్నెర్ర చేశారు. రైతు రుణ మాఫీ సంగతి తేల్చే దాకా సభ నిర్వహించవద్దని అడుగడుగునా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు గరీబోళ్లు అర్హులు కారా అంటూ మహిళలు విరుచుకు పడ్డారు. సర్కార్ ఏం ఒరగబెట్టిందేమిటి? ఎందుకు సభలు నిర్వహిస్తున్నారంటూ మండిపడ్డారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని ధ్వజమెత్తారు. జూలపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన' గ్రామ సభ ఉద్రిక్తతకు దారి తీసింది. అధికారులు దరఖాస్తుదారుల పేర్లు చదువుతుండగా ఒక్కసారిగా రైతులు, మహిళలు మూకుమ్మడిగా వేదిక వద్దకు చేరుకొని నిలదీశారు. రూ. 2 లక్షలు దాటిన పంట రుణ మాఫీ ఇంకెప్పుడూ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ మహిళలు మండిపడ్డారు. తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకోగా పోలీసులు నిలువరించారు. గుంట భూమి లేని తనకు ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు లేకపోవడంతో కట్ట సత్యమ్మ అనే మహిళ కంటతడి పెట్టింది. పెద్దాపూర్, కోనరావుపేటలోనూ ప్రజల నుంచి నిరసన సెగ తగిలింది. పెద్దాపూర్‌లో డబుల్ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు తొలి విడుతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి23: మల్యాలలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణారావు హాజరయ్యారు. గంగారం, అంకంపల్లి, చిన్నరాత్‌పల్లి, మంగపేట, ఇప్పలపల్లి, మడిపల్లి కాలనీలో సభలు జరిగాయి. ప్రభుత్వ పథకాలకు తాము అర్హులమైనా జాబితాలో తమ పేర్లు లేవని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. అనర్హులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో చేర్చారని అధికారులను నిలదీశారు. రుణమాఫీ ఎందుకు కాలేదని, సన్నవడ్లకు బోనస్ రాలేదని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అధికారుల నిలదీత..

సుల్తానాబాద్ రూరల్,జనవరి 23: కొదురుపాక, దేవునిపల్లి, బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి, సాంబయ్యపల్లిలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. దేవునిపల్లిలో తమను ప్రభుత్వ పథకాలకు ఎందుకు ఎంపిక చేయలేదని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. నర్సయ్యపల్లి సభకు అదనపు కలెక్టర్ వేణు హాజరయ్యారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ బందోబస్తు నిర్వహించారు.

కనగర్తి..అధికారులను చుట్టుముట్టి..

ఓదెల, జనవరి 23: మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు ప్రజల నిలదీతతో రసాభాసగా సాగాయి. కనగర్తిలో ఎమ్మెల్యే విజయరమణారావు వెళ్లిపోయిన తర్వాత లబ్ధిదారుల జాబితా చదవాలని గ్రామస్తులు పట్టుబట్టారు. అర్హులను ఎంపిక చేయలేదని, ఎలా తయారు చేశారని నిలదీశారు. మడకలో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ అర్హుల ఎంపికపై అధికారులను నిలదీశారు. గుంపుల, ఇందుర్తి, గోపరపల్లి, నాంసానిపల్లిలో కూడా ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శానగొండ, పొత్కపల్లి, ఓదెల, కనగర్తి, కొలనూర్‌లో జరిగిన సభలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రామయ్యపల్లిలో నిరసన

ధర్మారం,జనవరి23: మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో తమకు తమకు అన్యాయం జరిగిందని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. మల్లాపూర్, నర్సింగాపూర్, కొత్తపల్లి, ఎర్రగుంటపల్లి, పెర్కపల్లి, లంబాడి తండా (బీ), న్యూ కొత్తపల్లి, బుచ్చయ్యపల్లి, నర్సింహులపల్లి, రామయ్యపల్లి, దొంగతుర్తిలో సభలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, డీపీవో వీరబుచ్చయ్య పర్యవేక్షించారు. సర్వే చేసిన ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తమ పేర్లు ఎందుకు రాలేదని రామయ్యపల్లి గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ఇది వరకే తాము దరఖాస్తు చేసుకుంటే అర్హుల జాబితాలో పేర్లు రాలేదని, మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వస్తాయనే నమ్మకం ఏమిటని నిలదీశారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే తమ పేర్లు రాలేదని కొత్తలపల్లిలో పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

పెద్దపల్లి రూరల్, జనవరి 23: మండలంలోని రంగాపూర్, నిట్టూరు, కాపులపల్లి, రాగినేడు,కుర్మపల్లి, ముత్తారం, భోజన్నపేట, తుర్కలమద్దికుంట, గౌరెడ్డిపేటలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. భోజన్నపేట, గౌరెడ్డిపేట సభలకు ఎమ్మెల్యే విజయరమణారావు హాజరయ్యారు. రంగాపూర్‌లో మసభలో ఆత్మీయ భరోసా పథకం జాబితాను అధికారులు చదువుతుండగా మాజీ ఎంపీటీసీలు కలబోయిన మహేందర్, గంట రమేశ్, మాజీ ఉపసర్పంచ్ కొయ్యెడ సారయ్యగౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యెడ సతీశ్ గౌడ్ ఈ జాబితాను ఎవరు తయారు చేశారంటూ అధికారులను నిలదీశారు. పోలీసులు నాయకులు, ప్రజలను శాంతింపజేసి సభ కొనసాగేలా చూశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

అంతర్గాం, జనవరి 23: మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు మండలంలోని ముర్మూరు, ఎల్లంపల్లి, పొట్యాల, ఎగ్లాస్‌పూర్‌లో నిర్వహించిన సభలను తహసీల్దార్ రవీందర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామస్తుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రకటించారు.

అధికార పార్టీ కార్యకర్తలకే..

రామగిరి జనవరి 23 : మూడు రోజులుగా అధికారులు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో అధికార పార్టీ చెందిన నాయకులే ముఖ్య భూమిక పోషించారు. రామగిరి మండలంలో నిర్వహించిన పలు గ్రామసభల్లో నాలుగు పథకాలు ఎంపిక, దరఖాస్తుల పక్రియలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన భాగంగా ఆయా జీపీ కార్యాలయాల్లో ప్రదర్శించిన జాబితాలో సగానికి కంటే ఎక్కువ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు దక్కినట్లు తేటతెల్లమయిందని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తాయి. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు సూచించిన వారినే ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. చివరి రోజు బేగంపేట, నవాబ్‌పేట, నాగేపల్లి, లోంకకేసారంలో సభలు నిర్వహించారు. బేగంపేటలో నిర్వహించిన సభలో అధికారులతో పాటు అక్కడి గ్రామ కాంగ్రెస్ నాయకుడిని ఆహ్వానించడంపై పలువురు అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు అక్కడి గ్రామ ప్రజలు తెలిపారు.

ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లా?

నాగెపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన సభలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉన్నోళ్లకే ఇండ్లు, రేషన్ కార్డులు ఎందుకు మంజూరు చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల జాబితాలో అందరూ అధికార పార్టీ కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలే ఉన్నారని, ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని అధికారి దుర్గప్రసాద్‌తో వాగ్వాదానికి చేశారు. అర్హులను ఎందుకు గుర్తించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

ముగిసిన సభలు..

మంథని/మంథని రూరల్,జనవరి23: పట్టణంలోని పలు వార్డులతో పాటు మంథని మండలం రచ్చపల్లి, ఎక్లాస్‌పూర్, తోటగోపయ్యపల్లి, విలోచవరం, మల్లెపల్లి,గుంజపడుగు, సిరిపురం, చిల్లపల్లి, మైదుపల్లి పంచాయతీల్లో ప్రజా పాలన సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదం

ముత్తారం, జనవరి 23: మండలంలో ప్రజాపాలన గ్రామసభలు ముగిసినట్లు ఎంపీడీవో సురేశ్ తెలిపారు. చివరి రోజు నిర్వహించిన సభల్లో స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజలు తమ సమస్యలపై మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఖమ్మంపల్లి, జిల్లాలపల్లిలోని ఇసుక రీచ్‌ల వద్ద ఉన్న పంట పొలాల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అధికారుల నిలదీత

ఎలిగేడు,జనవరి 23: ఎలిగేడు, ముప్పిరితోట, సుల్తాన్‌పూర్‌లో ప్రజాపాలన సభలు నిర్వహించారు. అధికారులు ప్రకటించిన జాబితాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వ పథకాలకు ఎందుకు ఎంపిక చేయలేదంటూ నిలదీశారు.

గ్రామ సభల్లో గందరగోళం!

కమాన్‌పూర్, జనవరి 23 : కమాన్‌పూర్ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో గందరగోళం నెలకొంది. అర్హుల జాబితాను అధికారులు చదువుతుండగా ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు కేవలం 3500 అయితే ఒక్క కమాన్‌పూర్ మండలంలోనే అర్హులు 600 నుంచి 800లకు పైగా ఉన్నాని, ఈ జాబితాలోని పేర్లు ఎలా చదువుతారని ప్రశ్నించారు. ఒక్క పంచాయతీకే ఆ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అమాయకులను మభ్యపెడుతూ వారి మనోభావాలతో చెలగాట మాడు తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న హైడ్రామా అని ఆరోపించారు. అధికారులు- ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజల ఆందోళనలతో కమాన్‌పూర్‌లో సభను అర్థంతరంగా ముగించేశారు. జూలపల్లిలోనూ అదే గందరగోళం నెలకొంది. అరకొర వసతుల మధ్య ఏర్పాట్లు చేసి గ్రామ సభను అధికారులు, పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహించారు. అధికారులు ప్రకటించిన అర్హుల జాబితాపై ప్రజలు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. అధికారులను ప్రజలు సమావేశం నుంచి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేయ గా పోలీసుల బందోబస్తు మధ్య వారిని గ్రామ సభ నుండి పంపించారు. పేరపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో సైతం ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ఉన్నవారి పేర్లే మళ్లీ ఉన్నాయని అధికారుల ముందు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ సర్వే చేసి అర్హులకు పథకాలు అందజేయాలని కోరారు.

ప్రజలు రాక ఖాళీగా ఉన్న కుర్చీలు

ముగిసిన సభలు

పెద్దపల్లి, జనవరి23: పెద్దపల్లిలో ప్రజాపాలన వార్డు సభలు సాదాసీదాగా ముగిశాయి. గురువారం 5, 6, 11, 12, 17, 18, 23, 24,29, 30, 35, 36 వార్డుల్లో సభలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన 24వ వార్డు సభకు స్పందన కరువైంది. కనీసం పది మంది కూడా రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా కనిపించాయి. మూడు రోజుల పాటు పట్టణంలోని 36 వార్డుల్లో సభలు నిర్వహించారు. వార్డు సభల్లో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దాదాపు 2000 పై చిలుకు దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

వేదికపై కాంగ్రెస్ పార్టీ నాయకుల పెత్తనం

కోల్‌సిటీ : వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

కోల్‌సిటీ, జనవరి 23: నగరంలోని 5, 10, 15, 20, 25, 29, 30, 35, 40, 45, 50 డివిజన్లలో గురువారం వార్డు సభలు జరిగాయి. 30వ డివిజన్ సీతానగర్‌లో నిర్వహించిన సభకు మేయర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈనెల 26 నుంచి ఆహార భద్రతకార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాగా, ప్రజా పాలన వార్డు సభలు రామగుండం కార్పొరేషన్‌లో అభాసుపాలయ్యాయి. ప్రజా పాలన సభలా? లేక పార్టీ సభలా ? అన్న విమర్శలు వెల్లువెత్తాయి. పలువురి దరఖాస్తులను కాంగ్రె స్ పార్టీ కార్యకర్తలే దగ్గర ఉండి వేదికపై స్వీకరించి కార్పొరేషన్ సిబ్బందికి అప్పగించారు. అధికారిక వార్డు సభలో పార్టీ కార్యకర్తలు కూర్చొని పెత్తనం చెలాయించడం వల్ల జాబితాలో అవకతవకలు జరిగితే బాధ్యులెవరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వార్డు సభలు

జ్యోతినగర్, జనవరి 23: ఎన్టీపీసీ, రామగుండంలోని 5, 20వ డివిజన్లలో ప్రజాపాలన సభలు జరిగాయి. ఇక్కడ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జ్యోతినగర్ : అర్హుల జాబితా ప్రకటిస్తున్న అధికారులు

కమాన్‌పూర్ : అధికారులతో ప్రతిపక్ష పార్టీల నాయకుల వాగ్వాదం

రామగిరి : బేగంపేట గ్రామ సభలో వేదికపై కాంగ్రెస్ నాయకుడు

ముత్తారం : కేశన్‌పల్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న మాజీ సర్పంచ్ కుమార్

కాల్వశ్రీరాంపూర్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

గుండె వైద్య శిబిరం

జ్యోతినగర్(రామగుండం), జనవరి 23: కుందనపల్లిలోని హెచ్‌పీసీఎల్ డిపోలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డిపో సీనియర్ మేనేజర్ రాకేష్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం దవాఖాన జనరల్ ఫిజిషియన్ డాక్టర్ నాగరాజు సుమారు 130 మంది ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. హాస్పిటల్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడారు. హెచ్‌పీసీఎల్ ఉద్యోగులు, సిబ్బందికి ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో హెచ్‌పీసీఎల్ ఆపరేషన్స్ అసిస్టెంట్ మేనేజర్లు సీహెచ్ శీల, మాధురి, రూప్‌కుమార్, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, యూనస్ పాల్గొన్నారు.

25న జాతీయ ఓటరు దినోత్సవం

పెద్దపల్లి, జనవరి23: ఈనెల 25న కలెక్టరేట్‌లో జాతీయ ఓటరు దినోత్సవ నిర్వహించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్‌పై అవగాహన, నూతన ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు సన్మానం ఉంటుందని వివరించారు.

రేపు రామగుండం బల్దియా సమావేశం

కోల్‌సిటీ, జనవరి 23: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 16వ సర్వసభ్య సమావేశం ఈనెల 25న ఉదయం 11 గంటలకు బల్దియా కార్యాలయంలోని నిర్వహించనున్నట్లు మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ ఎఫ్ఏసీ జే అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీ కాలం ఈనెల 27న ముగియనున్న నేపథ్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

బావిలో పడి యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, జనవరి 23 : తుర్కల మద్దికుంటకు చెందిన యువకుడు ప్రమాదవశాత్తు బావిలో జారి పడి చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాలిలి ఉన్నాయి. గ్రామానికి చెందిన ఈదునూరి లక్ష్మణ్ ఇంట్లో అవసరాల కోసం చేద బావిలో నీరు తోడేందుకు వెళ్లాడు. నీటిని తోడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడడంతో గాయాలై చనిపోయాడు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి పంచనామా చేశారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేతాజీ ఆశయాలను కొనసాగించాలి

పెద్దపల్లి కమాన్, జనవరి 23 : స్వాతంత్రోద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమైనవి ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి కొనియాడారు. నేతాజీ జయంతి సందర్భంగా పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం పరాక్రమ్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి మనోహర్‌రెడ్డి, ఎన్‌సీసీ కేడెట్లు, వలంటీర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాంచందర్, ఎన్‌సీసీ ట్రైనర్ సతీశ్, అధ్యాపకులు సరిత, నిర్మల, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మారం,జనవరి 23: ధర్మారంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్‌లో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. విద్యార్థులు నేతాజీ అక్షరాకృతిలో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల పరేడ్ ఆకట్టుకుంది. ఇక్కడ కరస్పాండెంట్ సురేష్ కుమార్,ఎండీ జైన రమాదేవి పాల్గొన్నారు. నందిమేడారంలోని తెలంగాణ బాలుర గురుకుల విద్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఎస్ఐ లక్ష్మణ్ పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం ఖేలో భారత్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి ఆకుల వంశీ,ఎస్ఎఫ్ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్, గురుకుల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ఉన్నారు.

ధర్మారం : సాయిమణికంఠ మోడ్రన్ హైస్కూల్‌లో నేతాజీ అక్షరాకృతిలో విద్యార్థుల ప్రదర్శన

చైన్ స్నాచర్ల అరెస్టు

అంతర్గాం, జనవరి 23: తమ ద్విచక్ర వాహనంలో పెట్రోలు పోయించుకొని..ఆపై మహిళ మెడలోని బంగారు గొలుసు తెంపుకొని పరారైన దొంగలను 24 గంటల వ్యవధిలోనే అంతర్గాం పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఎస్ఐ వెంకటస్వామి గురువారం వివరాలు వెల్లడించారు. మంచిర్యాలకు చెందిన నామిని రమేశ్, మెడం శ్రీనివాస్ తమ బైక్‌పై అంతర్గాం మండలం ముర్మూరులోని పెసరి సత్తమ్మ కిరాణం షాపునకు బుధవారం సాయంత్రం వచ్చారు. బైక్‌లో పెట్రోలు పోయించుకున్న సదరు యువకులు ఆ మహిళ మెడలోని బంగారు పుస్తెలు తాడు తెంపుకొని అక్కడ నుంచి పరారయ్యారు. దీనితో లబోదిబోమంటూ సత్తమ్మ అంతర్గాం పోలీసులను ఆశ్రయించింది. గోదావరిఖని ఏసీపీ రమేశ్, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. 24 గంటల వ్యవధిలోనే చాకచక్యంగా ఎల్లంపల్లి డ్యామ్ వద్ద ఇద్దరు దొంగలను పట్టుకొని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, చోరీ జరిగిన 24 గంటల్లోపే దొంగలను పట్టుకున్న అంతర్గాం పోలీసులను అధికారులతో పాటు స్థానికులు అభినందించారు.

మోడల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి డీ గణేశ్

సుల్తానాబాద్ రూరల్, జనవరి 23: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ డీ గణేశ్ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోల్డీ బల్బీర్ కౌర్, వైస్ ప్రిన్సిపాల్ వై కొండయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, జనరల్ సెక్రటరీ రమేశ్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల ఏర్పాట్ల పరిశీలన

రామగిరి, జనవరి 23: ఈనెల 26న స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను ఇన్‌ఛార్జి జీఎం రఘుపతి గురువారం పరిశీలించారు. స్టేడియంలో వేడుకల నిర్వహణకు సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేడుకలను కార్మిక కుటుంబాలు వీక్షించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, పీవో సుదర్శనం, ఎస్‌వో షబ్బిరొద్దీన్,అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

వాల్ పోస్టర్ల విడుదల

పెద్దపల్లి టౌన్, జనవరి 23: పట్టణంలోని జెండా చౌరస్తాలో సీపీఎం నాలుగో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు గురువారం విడుదల చేశారు. ఈ నెల 25 నుంచి 28వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ జిల్లా సహాయ కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, నాయకులు సీపెల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, జిల్లెల ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.